జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 25-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 258 పేజీలు: 4 వెల : రూ.7

# రైళ్లలో.. గంజాయి పరుగులు



* పోలీసుల కన్నుగప్పి ఇతర ప్రాంతాలకు రవాణా
* జిల్లాలో నిత్యం పట్టుబడుతున్న గంజాయి ప్యాకెట్లు
* తరలిస్తుంది.. ఎక్కువగా పాతనేరస్థులు, యువకులే
* వ్యసనాలు, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయంపై ఆశతోనే ఈ వృత్తి
* పోలీసులు కన్నుగప్పి తరలింపు

శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 24 (వార్త):గంజాయి రవాణా శ్రీకాకుళం జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు సాగుతోంది. పోలీసులు గట్టి నిఘా పెట్టి దీన్ని అడ్డుకుంటున్నా.. జిల్లాలో రోజుకోచోట గంజాయి పట్టుబడుతునే ఉంది. ఒడిశా నుంచి తీసుకువచ్చిన గంజాయిని శ్రీకాకుళం జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిపోతోంది. ఎక్కువగా రైళ్లలోనే తరలిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా తరలిస్తూ కాసులు చేసుకుంటున్నారు. దొరికితే దొంగ.. లేకుంటే దొర అన్నట్టుగా ఈ వ్యవహారం సాగుతోంది. వ్యసనాలకు గురైన వారు, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించాలన్న వారు, పాత నేరస్తులే అధికంగా ఈ దందాను సాగిస్తున్నారన్నది.. ఇటీవల పోలీసులకు పట్టుబడిన వారిని చూస్తుంటే తెలుస్తోంది. ఇటీవల పట్టుబడిన వారు సైతం అధికంగా రైల్వే స్టేషన్ల వద్దనే. గంజాయి తరలింపు, విక్రయం చట్టరీత్యా నేరమని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా కొందరు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. గంజాయి రవాణాను అడ్డుకట్ట వేసేందుకు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సైతం కంకణం కట్టుకున్నారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గంజాయి తరలింపును అడ్డుకోవాలని, నిఘా పెంచాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. దీంతో పోలీసులు ఏకంగా ఓ బృందంగా ఏర్పడి రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో నిత్యం తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని ప్రశ్నిస్తున్నారు. వారి బ్యాగులను పరిశీలిస్తున్నారు. ఈ తరుణంలో ప్రతిరోజు గంజాయి ప్యాకెట్లు పట్టుబడుతున్నాయి. ఈనెల 15న పలాస రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 11 కేజీల గంజాయిని నలుగురు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈనెల 21న శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సింగుపురం హరకేశ్వర స్వామి ఆలయం సమీపంలోని కొండ దిగువన నలుగురు వ్యక్తుల నుంచి 21 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నలుగురు పాత నేరస్థులే. 22న టెక్కలిలోని మామిడితోటలో గంజాయిని పంచుకుంటున్న 11 మంది నుంచి 8కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. 23న ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద ఇద్దరు వ్యక్తుల నుంచి 31.110 కిలోల గంజాయిని స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 25న కవిటి మండలంలో ఆర్.బెల్గాము గ్రామ సమీపంలోని జాతీయ రహదారిలోని ఫ్లైఓవర్ వద్ద 21.60 కిలోల గంజాయితో నలుగురిని కవిటి పోలీసులు పట్టుకున్నారు. అయితే మరికొందరు పోలీసుల కన్నుగప్పి గంజాయిని జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తున్నారు. గంజాయిని తరలించేవారిని కాకుండా వాటి మూలాలపై పోలీసులు దృష్టి సారిస్తే కొంతవరకూ అడ్డుకట్ట వేయవచ్చని పలువురు భావిస్తున్నారు.






ఇటీవల పట్టుబడిన గంజాయి తరలింపుదారులు

## బలగలో యువకుడి హత్య?



శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 24 (వార్త): శ్రీకాకుళం నగరంలోని ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ పి.ఈశ్వరరావు అందించిన వివరాలిలా ఉన్నాయి. బలగ శివాలయం సమీపంలో నివాసముంటున్న మజ్జి రమేష్(30)కి ఒడిశాకు చెందిన శశితో 2012లో వివాహమైంది. రమేష్ స్క్రాప్ షాప్‌లో పనిచేస్తూ భార్య, ఇద్దరు పిల్లలతో జీవిస్తున్నాడు. శశి కూడా పనికి వెళుతోంది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో శశి ఇంటికి వెళ్లి తలుపులు కొట్టగా రమేష్ తలుపులు తీయలేదు. దీంతో హడ్కో కాలనీలో ఉన్న అత్త విజయమ్మ వద్దకు వెళ్లి తన భర్త ఇంటి తలుపు తీయడం లేదని చెప్పింది. ఇంటి వెనుక తలుపులు తెరచి ఉండడంతో వారిద్దరూ లోపలికి వెళ్లి పరిశీలించగా హాలులో రమేష్ విగతజీవిగా పడి ఉన్నాడు. దీంతో వారు రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందజేశారు. సీఐ వచ్చి ఏం జరిగిందన్న దానిపై విచారణ చేపట్టారు. ఇంటి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టడం, పెరటి తలుపులు తీసి ఉన్న నేపథ్యంలో ఇది ఆత్మహత్య కాదని, హత్యేనని పోలీసులు భావిస్తున్నారు. రమేష్ తల్లి విజయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వైభవంగా ముగిసిన వాసుదేవుని బ్రహ్మోత్సవాలు

* గరుడ ధ్వజాన్ని అవరోహణం చేసి పండితులు
* స్వామి మూలమూర్తికి ఉత్సావానంతర స్నపనం

**మందస, ఫిబ్రవరి 24(వార్త):** మందస ప్రాంత ఇలవేలుపు వాసుదేవుని 16వ బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. కోరిన కోర్కెలు తీర్చే భగవంతుని భక్తులు కొలిచే వాసుదేవుని నిజరూపాన్ని కనులారా కాంచి, భక్తి తన్మయత్వానికి గుర య్యారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో మూలమూర్తి స్వామివారికి స్నపనం కావించి, సర్వాలంకృతుని కావించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీపుష్పయాగం, ద్వాదశారాధనలలో బెజ్జిపుట్టుగకు చెందిన శ్రీచక్రపెరుమాళ్ బృందం పొందల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలపించిన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వేదపండితులు, అర్చకులు స్వామి సేవలో తరించి, వెనుదిరిగారు. శ్రీరామానుజ యూత్ అవిశ్రాంత సేవలు అందించింది. ఆండాళ్ల గోష్టితో పాటు పలువురు భక్తులు, స్వచ్ఛందసేవకులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, విరివిగా సేవలు అందించారు. దాతలు కూడా విరాళాలు అందించి, ఉత్సవాలు విజయానికి సాయం అందించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలు, అధికారులు స్వామిని దర్శించుకున్నారు. త్రిదండి దేవనాథరామానుజ జీయర్ స్వామి, ప్రధాన అర్చకులు కూర్మాచార్యులతో పాటు అర్చకులు సచ్చిదానందపాడి, సంతోష్ స్వామి, వివేక్ స్వామి, అనిల్ స్వామి, వివేక్ స్వామి, అనిల్ స్వామి ఎనలేని సేవలందించారు. విశాఖపట్నం నుంచి శ్రీకాంత్ చార్యస్వామి, విజయవాడ నుంచి అనంతాచార్యస్వామి, శ్రీరంగధామం నుంచి అప్పన్నస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. నృత్య, సంగీత కళాకారులు స్వామి సేవలో తరించారు. బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జిబిషన్లో యాత్రికులను సందడి చేశారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బహడపల్లిలో నేడు మెగా వైద్య శిబిరం

**మందస, ఫిబ్రవరి 24(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లి గ్రామంలో ఈ నెల 25న మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాయత్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొర్ల కన్నారావు, ఆయన మిత్ర బృందం, జేమ్స్ హాస్పిటల్(రాగోలు) ) మేనేజర్ బొడ్డాపు చిన్నారావు, ఏరియా మేనేజర్ రాపాక తిరుపతిరావు చెప్పారు. బహడపల్లి గ్రామ పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో, జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. శిబిరంలో అన్ని రకాల సాధారణ వ్యాధులు, కిడ్నీ, గుండె, కేన్సర్, గైనిక్ వ్యాధులకు ఉచితంగా తనిఖీలు చేయబడుతుందని, వీటితో పాటు బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు ఉచితంగా చేయబడుతుందన్నారు. అవసరమైన పేషెంట్స్ కు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు కొర్ల కన్నారావు(8897554499), బొడ్డాపు చిన్నారావు(7337362543), రాపాక తిరుపతిరావు(7093295821)లను సంప్రదించాలని సూచించారు.

# నేత్ర సంరక్షణపై శ్రద్ధ వహించాలి

**-పోలీసు సిబ్బందికి ఎస్పీ మహేశ్వర రెడ్డి సూచన**

**-ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహణ**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** పోలీసు సిబ్బందికి కంటి చూపు చాల ముఖ్యమని, కంటి ఆరోగ్యం పై శ్రద్ధ వహించి, క్రమం తప్పకుండా పరీక్షించు కుంటుండాలని ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి పేర్కొ న్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా శ్రీ పుష్పగిరి కంటి ఆసుపత్రి (విజయనగరం )వారి సౌజన్యంతో సోమవారం జిల్లా పోలీసు కార్యాల యంలో పోలీసు సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పలువురు పోలీసు కానిస్టేబుల్ తో పాటు, జిల్లా కేంద్రంగా జిల్లా పోలీసు కార్యాలయం,డిసిఆర్బి,ఎస్బి ఇతర విభాగాల మినిస్టీయల్,పోలీసు సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మానవ శరీరంలో కళ్ళు అనే అవయవాలు చాలా ప్రధానమైనవి అని అలాంటి నేత్రాలను మనం ఎప్పుడు పరిరక్షించుకుని బాధ్యత మనపై ఉందని సూచించి నిర్లక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కంటి చూపు బాగుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు అని తెలిపి మానవ నేత్రాలు ఆవశ్యకత గురించి వివరించి, పోలీసు సిబ్బంది అందరికీ ఉచిత కంటి పరీక్షలు చేయడానికి ముందుకు వచ్చిన శ్రీ పుష్పగిరి కంటి ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులు కు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జరిగిన వైద్య పరీక్ష శిబిరంలో సుమారు 175 మంది పోలీస్ సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ,సైబర్ సెల్ సీఐ శ్రీనివాస్,సి.ఎస్.ఆర్ మేనేజర్ రమా దేవి,వైద్యులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

**మందస, ఫిబ్రవరి 24(వార్త):** మందస మండలంలోని జాతీయరహదారిపై మఖరజోల గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సైన సరస్వతి ఆమె కుమారుడు సోంపేట నుంచి పలాస వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా.. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సరస్వతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్కు సమాచారం అందడంతో ఈఎంటీ ఉప్పాడ గోపాలకృష్ణ, పైలట్ మరడ రామచంద్రరెడ్డి సంఘటనా స్థలానికి చేరు కుని ప్రాథమిక చికిత్స అందించారు. బాధితురాలిని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## ఆయన నేత్రాలు సజీవం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** పొందూరు అఫీషియల్ కాలనీకి చెందిన కాళ్లకురి శాంతారాం సోమవారం మరణించగా, ఆయన నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి సుజాత, నంది ఉమాశంకర్ ఆయన కార్నియా సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ మల్లేశ్వరరావు గారు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 7842699321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.



## బాధ్యతలు స్వీకరించిన నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ శివకుమార్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** శ్రీకాకుళం నగర పాలక సంస్థ సహాయ కమిషనర్గా వైవీ శివకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు మహావిశాఖ నగర పాలక సంస్థ లో పర్యవేక్షణగా పనిచేస్తున్న ఈయనకు గ్రేడ్ 2 పురపాలక కమీషనర్ గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ నియమించింది.



# వంశధార జలాలను సాధిద్దాం

**-రైతుల ఏకగ్రీవ తీర్మానం**

**మందస, ఫిబ్రవరి 24(వార్త):** వంశధార నదీ జలాలను సాధించుకుందామని రైతులంతా ముక్తకంఠంతో అన్నారు. మందస మండలంలోని హరిపురము లోగల మార్పు గ్రంధాలయంలో కొర్ల హేమారావు చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వంశధార నదీజలాల సాధనకై సింగల్ ఎజండాతో ముందుకు పోదామన్నారు. పలాస డివిజన్ రైతులు పట్ల ఏ ఒక్క నాయకుడికి అభిమానం లేదని, పలాస నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న గ్రామాలు రైతులు నీరు లేక పంటలు పండక భూములు వదలి వలసలు పోయి, కూలీలుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రతీ నాయకులకు తెలిసి నప్పటికీ వంశధార నీరు ఇచ్ఛాపురం వరకు పొడిగించడానికి కృషి చేయడం లేదని ధ్వజమెత్తారు. స్వతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు అవుతున్నప్పటికీ రైతులకు సాగునీరు అందించక పోవడము దురదృష్టమన్నారు. రైతులంతా పార్టీలకు అతీతముగా ముందుకు సాగాలని తీర్మా నించారు. కార్యక్రమములో దాసరి శ్రీరాములు, త్రిలోచన, రామారావు, సింహ్మాద్రి, వి.మాధవరావు



(ఎంపీటీసీ), డి. వైకుంఠ రావు(కుంటికోట సర్పంచ్), వై.నాగేశ్వరావు, వెంకటరావు, సీహెచ్ చలపతి, సిస్టు బాబూజీ, కొవ్వూరు కన్నయ్య, కొర్నాని గంగాధర్, పాపారావు, పిడిమందస సర్పంచ్ ఉమామహేశ్వర్, నరసింహ, నల్ల హడ్డి, గుంటు లోకనాదం, కొమర వాసు, ముకుంద, మార్పు మన్మదరావు, భావన పద్మనాభం, ధనుంజయ, జోగారావు, దాసరి మోహనరావు, సోమనాథం, గౌరకల చిన్నయ్య అందరూ పాల్గొన్నారు. అనంతరం రైతులంతా ఏకగ్రీవంగా కమిటిని ఏర్పాటు చేశారు.

## వైభవంగా ఆదిత్యుని కళ్యాణం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారికి సోమవారం వైభవంగా కళ్యాణం నిర్వహించారు. మాఘ బహుళ ఏకాదశి పురస్కరించుకొని స్వామి వారికి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ గారు తెలిపారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.



# కార్యకర్తకు పలాస ఎమ్మెల్యే దంపతుల ఆర్థికసాయం




**పలాస, ఫిబ్రవరి 24(వార్త):** ఏ కష్టమొచ్చిన తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇస్తూ సీనియర్ తెలుగుదేశం కార్యకర్త బూర్ల ఢిల్లేశ్వర్ రావుకు పలాస ఎమ్మెల్యే దంపతులు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం సోమవారం పలాస టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరి అందజేశారు. పలాస మండలం, కిస్టుపురం గ్రామంలో బుర్లే డిల్లేశ్వరరావు అనే తెలుగుదేశం సీనియర్ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర శ్రీశైన సాధికారిక సభ్యుడు బూరెలు సూర్య కృష్ణంరాజు శాసనసభ్యులు గౌతు శిరీష, వెంకన్న చౌదరికి పరిస్థితి వివరించగా ఎమ్మెల్యే దంపతులు ఆదుకుంటామని ముందుకు వచ్చారు. ఈ విషయంలో మానవతా దృక్పథంతో తలగాన వాసు రూ.50000 ఆర్థిక సహాయం వెంకన్న చౌదరి గారి చేతులమీదుగా అందించారు. డిల్లేశ్వరావుకి వైద్య పరముగా సహకారం అందిస్తామని వెంకన్న చౌదరి భరోసా ఇచ్చారు. అంతకు మునుపు కూడా వాసు గారు అనేక సందర్భాల్లో అనేకమందికి ఆర్థికంగా ఆదుకున్నారు.

ఈ సందర్భంగా వెంకన్న చౌదరి తలగాన వాసుకి అభినందించారు. వెంకన్నా చౌదరికి వాసుకి కృష్ణంరాజు, డిల్లేశ్వరరావు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## తెలుగు మహాసభలకు రండి

**-ఛత్తీస్‌గడ్ సీఎంకు ఆహ్వానం**

సోంపేట, **మందస, ఫిబ్రవరి 24(వార్త):** మార్చి 8,9 తేదీలలో రాష్ట్ర రాజధాని రాయపూర్ లో జరిగే ద్వితీయ తెలుగు మహాసభలకు హాజరు కావాలని ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని సంఘం అధ్యక్షులు ఆర్ మురళి కోరారు. సోమవారం రాయపూర్ లో ముఖ్యమంత్రి ని కలిసి మహాసభలు ఇక్కడే నిర్వహించడానికి గల కారణాలు వివరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు





## విద్యార్థులకు ఇష్టపూర్వక భోజనం అందివ్వండి


**-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో స్వీకరిస్తున్న విద్యార్థులంతా శుచి, శుభ్రతలను పాటించి శత శాతం ఇష్ట పూర్వకంగా భోజనాలు స్వీకరించే విధంగా అక్షయ పాత్ర సంస్థ అధికారులు చర్యలు చేపట్టాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. సింగుపురంలోని అక్షయపాత్ర వంటశాలను సోమవారం ఆయన సందర్శించారు, అక్కడి అధికారులు సిబ్బందితో భేటీ అయ్యారు,జిల్లా వ్యాప్తంగా ఎన్ని పాఠశాలల విద్యార్థులకు భోజనం సమకూరుస్తున్నారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో మెనూ బోర్డులు ప్రదర్శిస్తున్నారా, భోజనాలు తిరస్కరిస్తున్న విద్యార్థుల సంఖ్య ఎంత,ఇటువంటి వారి తల్లిదండ్రులలో మాట్లాడి స్వీకరించే విధంగా సంస్థ తరపున చేపడుతున్న చర్యలుపై అడిగి తెలుసుకున్నారు, అలాగే భోజనాలు అందించే పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థుల నుండి సూచనలు,సలహాలు అందించేలా ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటుకు చర్యలు చేపట్టారా,అటువంటివి ఎక్కడెక్కడ ఉన్నయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని పిల్లలకు సంపూర్ణ పోషకాహారం అందించాలనే ఏకైక లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని వందల కోట్లు రూపాయల బడ్జెట్లు కేటాయించి అమలు చేస్తున్నాయని అన్నారు, జిల్లా వ్యాప్తంగా సంస్థ సరఫరా చేస్తున్న 309 పాఠశాలలు,5 కళాశాలల్లో పిల్లలు తిరస్కరించే భోజనంగా కాకుండా, ఇష్టపూర్వకంగా అడిగి స్వీకరించే విధంగా ఎప్పటికప్పుడు ముందస్తు ప్రణాళికలతో అక్షయపాత్ర సంస్థ అడుగులు వేయాలని సూచించారు,రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత మెరుగైన రూపంలో అందించేలా తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారధ్యాన రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట రమణ, అక్షయ పాత్ర సంస్థ ఆపరేషన్స్ మేనేజర్ పి.వెంకటరాజు, పౌర సంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ ఎస్.కె.అహ్మద్, ప్రొడక్షన్ ఇన్‌చార్జి టి.రాజశేఖర్, స్టోర్స్ మేనేజర్ ఎస్.విశ్వనాథ్, అకౌంట్స్ ఆఫీసర్ జి.యోగేంద్రరావు, కె.శ్రీనివాస్, ఎం.వాసుదేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ సిటిజన్ సర్వే త్వరగా పూర్తి చేయాలి

**-కమిషనర్ నడిపేన రామారావు**

**పలాస, ఫిబ్రవరి 24(వార్త):** మిస్సింగ్ సిటిజన్ సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మిస్సింగ్ సిటిజన్ సర్వేలో భాగంగా పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘము, పలాస మండల పరిధిలో ఏపీ ఈ డి పి సి ఎల్ శాఖకు సంబంధించి మిస్సింగ్ సిటిజన్ సర్వే ను త్వరితగతిన పూర్తి చేయవలసి ఉన్నందున, పలాస ఎంపీడీవో , అసిస్టెంట్ విద్యుత్ డివిజనల్ ఇంజనీరు, పలాస, కాశీబుగ్గ విద్యుత్ ఏఈలు సయుక్తంగా పలాస మున్సిపాలిటీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ డాష్ బోర్డ్ పై లబ్ధిదారుల వివరాలు కనిపించాలని ఆదేశాల మేరకు పూర్తి చేయవలసిన బాధ్యత అందరిఉందని చెప్పారు. ప్రజల కుటుంబాల వివరాలు తెలుసుకోవలసిన బాధ్యత మనందరిని అన్నారు. డోర్ టు డోర్ వివరాలు తెలియవలసి ఉందని, అందుకుగాను సమగ్రమైన వివరాలతో కూడిన, ఇంటింటికి వెళ్లి ఆ వివరాలు తెలియవలసిన అవసరం ఉందని చెప్పారు. శాశ్వత వలస కూలీలు, తాత్కాలిక వలస కూలీలు వివరాలు తెలుసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ ఏడిఈ కృష్ణమూర్తి, ఎంపీడీవో వసంత్ కుమార్, పలాస ఏఈ నాగభూషణరావు, కాశీబుగ్గ ఏఈ వివేకానంద రావు, కార్యదర్శిలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీగా రఘువర్మని గెలిపించాలి

**మందస, ఫిబ్రవరి 24(వార్త):** ఎంఎల్సీ గా పాకలపాటి రఘువర్మ గెలిపించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు మందస మండలం లో ప్రచారం నిర్వహించారు. హరిపురం, అంబుగాం, లొహరిబంధ, బేతాళపురం, బహాడపల్లి, మందస, బీఎస్ పురం, సొండిపూడి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి, కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు సీరియల్ నెంబర్ 7లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన, నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామి నాయుడు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, క్లస్టర్ ఇంచార్జి తమిరి భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగారాజు, తెలుగు యువత అధ్యక్షుడు ముడుమంచి నవీన్ కుమార్, సీనియర్ నాయకులు బైరిశెట్టి గున్నయ్య, పుల్లా వాసు, బీఎస్ జోగారావు, మురళి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






**కొత్తూరు, ఫిబ్రవరి 24(వార్త):** మాతల, పొంటూరు, కురిగాం కడుము గ్రామాల్లోని పాఠశాలలకు సోమవారం నాడు కొత్తూరు మండల టీడీపీ నాయకులు ఈనెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవింద రావు ఆదేశాల మేరకు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు పాఠశాల లకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల స్థాయి నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ అగతముడి అరుణ్ కుమార్, మాజీ టిడిపి మండల అధ్యక్షులు మాతల గాంధీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర్, అరుబోలు దశరథ, టీడీపీ సీనియర్ నాయకులు ముగతి కృష్ణ, పైల లక్ష్మణ రావుతో పాటు పలువురు నాయకులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

**వంగర, ఫిబ్రవరి 24(వార్త):** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘువర్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వంగర మండల కూటమి నాయకులు సోమవారం వంగర మండలంలోని పలు పాఠశాలలో ప్రచారం చేశారు .ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థి పాకలపాటి. రఘువర్మ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎం సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయ ఓటర్లు ను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రావు ,మాజీ ఎంపీపీ ప్రతి నిది యలకల దుర్గ బాబు,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు లచ్చు భక్తుల క్రిష్ణ మూర్తి,%జ్ఞుఖుఎం% అద్యక్షులు బెజ్జి పురపు రవి,బోరౌతు రాంబాబు,సాదేం అప్పలనాయుడు,బెవెర రమేష్, బెజ్జి పురపు ముకుంద, గుడి వాడ మహేష్ ,వెలగాడ ఉమా , ఆలుబిల్లి పార్థసారథి చింత అప్పల నాయుడు ,లెంక సింహాచలం, దుప్పాడ జనార్దన రావు, కూటమి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయండి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** జిల్లాలో పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఏర్పాట్లపై జిల్లా విద్యాశాఖ,సర్వ శిక్షా అభియాన్ అధికారులతో ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సోమవారం పట్టణంలోని సర్వశిక్షా అభియాన్ సమావేశ మందిరంలో మండల విద్యాశాఖాధికారులు, కెజిబివి.పాఠశాలలు, మోడల్ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ఎస్.ఓలతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, సర్వశిక్షా అభియాన్ ఎపిసి ఎస్.శశిభూషణరావు సారథ్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమంలో భాగంగా ఈ వార్షిక పరీక్షల్లో వసతులు లేమి, ట్రాఫిక్ నిబంధనల ఇక్కట్లు, అనారోగ్య సమస్యలు,రోడ్ రవాణా ఇబ్బందులతో ఏ ఒక్క విద్యార్థి పరీక్షలను కోల్పోకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి 28,934 మంది విద్యార్థిని,విద్యార్థులు వివిధ పరీక్ష కేంద్రాల నుండి హాజరవుతున్నారని,వీరిలో. కెజిబీవీల నుండి 1000మంది హాజరు కాబోతున్నట్టు వివరించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు,ఆదేశాలు అమలులో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సౌకర్యవంతమైన ఏర్పాట్లు జరిగేలా ప్రణాళికాయుత చర్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేస్తామన్న భరోసానిచ్చారు. సర్వశిక్షా అభియాన్ ఏపిసి.ఎస్.శశి భూషణ రావు మాట్లాడుతూ అన్ని కెజిబీవీల్లో చక్కని ఉత్తీర్ణత సాధించేలా పాఠశాలలను సందర్శించి తగిన ఏర్పాట్లు సలహాలు,సూచనలు చేస్తున్నట్టు తెలిపారు సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట రమణ, వివిధ మండలాల ఎం.ఈ.ఓలు, ఎం. వాసుదేవ కుమార్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రఘువర్మకు పి.టి.ఎల్.యు మద్దతు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24(వార్త):** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మకి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గంగు మన్మథరావు తెలిపారు. ఈ మేరకు కేంద్ర విమానయాన పౌర శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎం.ఎల్.ఎ గౌండు శంకర్, టీచర్స్ ఎం.ఎల్.సి రఘువర్మకి కలిసి లిఖిత పూర్వకంగా సంపూర్ణ మద్దతు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో పి.టి.ఎల్ యు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు రాగోలు నాగశివ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాయికర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించండి

**-యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుభాషిని పిలుపు**



**మందస, ఫిబ్రవరి 24(వార్త):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయ గౌరిని గెలిపించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొర్రా సుభాషిని(ఏలూరు), యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.ధనలక్ష్మి, యుటిఎఫ్ మహిళ నాయకులు పి.స్వరాజ్యలక్ష్మి, ఎ.అన్నపూర్ణ తదితరులు కోరారు. మందస మండలంలోని హరిపురం, జి.ఆర్.పురం ఉన్నత పాఠశాలలతో బాటు మందస, కేజీబీవీ, హరిపురం గీతం టాలెంట్ పాఠశాలలను సందర్శించి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నటువంటి మహిళా ఉద్యమ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, వేయించి గెలిపించమని పిలుపునిచ్చారు. కోరెడ్ల విజయ గౌరి గెలుపుతో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా రంగంలో రకరకాల సంస్కరణలు అమలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తుందని, 117 జీవో రద్దు చేయమని కోరుతుంటే ప్రస్తుత ప్రభుత్వం జీవో రద్దు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ విద్యా రంగంలో సరైన ప్రత్యామ్నాయలు చేయట్లేదని ,ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే మాధ్యమంలో విద్యాబోధన చేయాలని నిర్ణయించిందని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతారని తెలిపారు ప్రస్తుత ప్రభుత్వం పిఆర్సి, డి ఎ బకాయిల చెల్లింపు ఊసు ఎత్తడం లేదన్నారు .ప్రభుత్వ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 25 వేల కోట్ల రూపాయలు బకాయి ఉన్నప్పటికీ వాటిని చెల్లించడానికి ప్రస్తుత ప్రభుత్వం కృషి చేయటం లేదని వాపోయారు. హై స్కూల్ ప్లస్ లను ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి కో ఎడ్యుకేషన్ కళాశాలలగా మార్చవలసిన పరిస్థితిల్లో రద్దు చేసే నిర్ణయానికి ప్రభుత్వం రావడం సరికాదని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ ,జూనియర్ ఐటిఐ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీవో 114 అమలు కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులకు సంక్షేమ నిధి ఏర్పాటు, ఆరోగ్య భీమా గుర్తింపు కార్డులు మంజూరు కోసం పోరాడుతారని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలపై సుదీర్ఘకాలం పోరాడిన అనుభవంతో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ గౌరికి ఉపాధ్యాయులు , అధ్యాపకులు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. వీరితోపాటు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గున్న రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావులు ఉన్నారు.



## ఘనముగా కామ్రేడ్ జయమ్మ వర్ధంతి

**పలాస, ఫిబ్రవరి 24(వార్త):** ధీర వనిత కామ్రేడ్ జయమ్మ 5వ వర్ధంతి సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో సోమవారం ఘన నివాళులర్పించారు. సి.పి.ఐ (యం.యల్) న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటి బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో స్మారక సభను నిర్వహించింది. సి.పి.ఐ (ఎం.ఎల్ ) న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటి జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన సాగిన సంతాప సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వంకల మాధవరావు, పలు ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి, ప్రగతిశీల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, హేమక్క జానకమ్మ గీతజె.వీరాస్వామి, పాపయ్య, ఉత్తరాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కుత్తుం వినోద్ ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షులు పోతనపల్లి నాగమణి, సార జగన్ అరుణోదయ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రం చేయాలి



**పలాస, ఫిబ్రవరి 24(వార్త):** శానిటేషన్ పర్యటనలో భాగంగా వివిధ వార్డులలో పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు పర్యటించారు. సోమవారం కాశీబుగ్గ గాయత్రి నగర్ 18 వ వార్డు రోడ్ స్వీపింగును పరిశీలించి, 17 వ వార్డు ఎంపీడీవో రోడ్ లో అనధికారికంగా వేసిన డెబ్రిస్ ను తక్షణం తొలగించవలసిందిగా ఆదేశించారు. పలాస 24వ వార్డు కొత్వాల్ వీధి పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శానిటేషన్ పరిస్థితిని పరిశీలించి, ఆ ప్రాంతంలో మరింత మెరుగైన శానిటేషన్ అందించవలసిందిగా పారిశుధ్య సిబ్బంది తగు సూచనలు చేశారు . పలాస 23వ వార్డు ఎల్లమ్మ తల్లి గుడి వీధి లో మేజర్ డ్రైన్ పరిస్థితిని పరిశీలించి, తక్షణం కాలువలో ఉన్న చెత్త చదరం తొలగించిలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించి, పలాస కాపు వీధిలో శానిటేషన్ పరిస్థితిని పరిశీలించారు. పలాస 23 వ వార్డు బ్రాహ్మణ వీధి జంక్షన్ లో వాహన రాకపోకల వలన కుంగిపోయిన కల్వర్ట్ ను పరిశీలన చేసి, కొత్త కల్వర్ట్ నిర్మాణం కోసం ఎస్టిమేట్స్ వెయ్యాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. సందర్భంగా సూది కొండ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించే ప్రక్రియను పరివేక్షించారు. ఈయనతో పాటు తాసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి, కాశిబుగ్గ సిఐ పి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్రాభివృద్ధికి అంగన్‌వాడీలు కృషి చేయాలి



**వంగర, ఫిబ్రవరి 24(వార్త):** పిల్లల సమగ్రాభివృద్ధికి అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని వంగర మండల విద్యాశాఖ అధికారి-2. ఖండాపు.జగదీశ్వరి సూచించారు. వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన జ్ఞానజ్యోతి శిక్షణ 5వరోజు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వరీ మాట్లాడుతూ పిల్లల అభ్యసనకు పునాది అంగనవాడి కేంద్రం అని, వారి సర్వతోముఖాభివృద్ధికి అంగన్వాడి కార్యకర్తలు మరింతగా పాటుపడాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాభివృద్ధిలో అంగన్వాడి కార్యకర్తలతో పాటు తల్లిదండ్రులు, సమాజ సభ్యులు పాత్ర కీలకమైంది అని వివరించారు. బాల్యారంభ దశలో అంగన్వాడి పిల్లలు అన్ని విధాల అభివృద్ధి సాధనకు తల్లిదండ్రులు, సమాజం యువత, అంగన్వాడి కార్యకర్తలు ప్రముఖ పాత్ర వహించాలని స్పష్టం చేశారు. పిల్లల జీవితాల్లో ప్రాథమిక దశ నుండే అవసరమైన విద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. బిడ్డ అభివృద్ధికి ,సామర్థ్యాలు, భావోద్వేగాలు గుర్తించడానికి అంగన్వాడి కార్యకర్తలు ఎల్లప్పుడూ చురుకైన పాత్ర వహించాలని జగదీశ్వరి పిలుపునిచ్చారు. డిఆర్పీలు గా రాష్ట్ర ఉత్తమడిఆర్పీలు అవార్డు గ్రహీత వడ్డీ ఉషారాణి, ఎం లక్ష్మీనారాయణ, బి శ్రీనివాసరావు ఈసీసీఈ కోసం సామర్థ్యాల కార్యక్రమం, పాఠశాల సంసిద్ధత మేలా వంటి పలు అంశాల పట్ల అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు జి. రజినీదుర్గ, డి కళ్యాణి, జి అమ్మనమ్మలు తో పాటు ఎం ఐఏస్.డి .కిరణ్ కుమార్, తవిటినాయుడు, సిఆర్ఎంటిలు వాసు,ఎం గణపతి,ఎస్. శ్రీను, బి. ప్రేమ్ కుమార్, పారయ్య, అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు. అంగన్వాడి టీచర్లు తయారుచేసిన బోధనోపకరణాలు ఎంతో సృజనాత్మకంగా ఆకట్టుకున్నాయి.

# సామాజికవేత్త బెస్తకు డాక్టరేట్

**-నాడు ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పోరాటం**

**-నేడు రైతు సమస్యలపై పోరాటం**

**-ఆయన జీవితమే సామాజిక దృక్పథం**



**మందస, ఫిబ్రవరి 24(వార్త):** బెస్త కామేశ్వరావు నిజమైన రైతు నాయకుడు.. స్వార్థం లేకుండా రైతాంగ సమస్యలపై పోరాటం చేసే నాయకుడు. వ్యవసాయం చేస్తూ.. రైతులు పక్షాన నిలబడే మంచి వ్యక్తిత్వం ఉన్న సంఘసేవకుడు. వృద్ధాప్యంలో ప్రవేశించిన ఆయనకు అలుపు తెలియదు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడుతూ, అవిశ్రాంతంగా పోరాటం చేయడమే ఆయన నైజం. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవకుడిగా గుర్తింపు ఉన్న బెస్త కామేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ వరించింది. ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన సామాన్య జీవితమే గడుపుతున్నారు. కామేశ్వరరావు జీవితం పోరాటాలకు నిలయం కావడంతో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్స్ అకాడమీ గౌరవ డాక్టరేట్తో సత్కరించింది.






మందస మండలంలోని జిల్లుండ గ్రామానికి చెందిన కామేశ్వరరావు 1971 నుంచి ఆర్ఎస్ఎస్లో పని చేశారు. 1975 జూన్ 25న ఎమర్జన్సీ డిక్లేర్ చేయడంతో ఎమర్జన్సీ వ్యతిరేకంగా పోరాటం చేసి, రెండు నెలలు జైలు పాలయ్యారు. 1977లో ఎమర్జన్సీ ఎత్తివేసే వరకు ఆయన లోక సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో పని చేశారు. అనంతరం ఆర్ఎస్ఎస్లో మూడు సంవత్సరాలు శిక్షణ తీసుకుని, శ్రీకాకుళం జిల్లా సేవలు ప్రారంభించారు. నాగావళి ఉప్పెన టైంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు చేపట్టారు. 2000వ సంవత్సరంలో మహేంద్ర రైతు సంఘం స్థాపించి, అధ్యక్షుడుగా ఉంటూ.. 25 సంవత్సరాలుగా రైతు సమస్యలు పోరాటాలు చేస్తున్నారు. అదేవిధంగా సమరసత సేవా ఫౌండేషన్లో ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు.

అనేక సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్న బెస్త కామేశ్వరరావు సేవలను గుర్తించి, తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ అకాడమీ ఆయనకు గౌరవ డాక్టరేట్ అందించి, సత్కరించింది. ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన శ్రీకాకుళం జిల్లావాసి చేస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు కామేశ్వరరావు డాక్టరేట్ పొందడం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఈ ప్రాంతీయులు పేర్కొంటున్నారు. చైతన్య రైతుసంఘము అధ్యక్షుడు మామిడి మాధవరావు, ముకుందరావు, మజ్జి బాబురావు, సోమనాథ, దాసరి శ్రీరాములు, తామాడ త్రిలోచన, సింహ్మాద్రి, రామారావు, నల్ల హడ్డి సర్పంచ్ లు డి.వైకుంఠ రావు, ఉమామహేశ్వరావు, ఎంపీటీసీ వి.మాధవరావు తదితరులు కామేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

## చివరకు వరకు దేశసేవలోనే తరిస్తాను..

తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ అకాడమీ గుర్తించి, గౌరవ డాక్టరేట్ అందివ్వడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టరేట్ గ్రహీత బెస్త కామేశ్వరావు తెలిపారు. ఏ సేవలకు గుర్తింపు వచ్చిందో అదే సేవను దేశసేవలో కొనసాగిస్తానన్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందించిన అకాడమీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546